రావణకాష్టంలా మణిపూర్



తాజా హింసతో మళ్లీ ఉద్రిక్తత
సీఎం సహా ప్రజాప్రతినిధుల ఇండ్లపై నిరసనకారుల దాడి
బీజేపీ సర్కారుకు మద్దతు ఉపసంహరణ: ఎన్పీపీ ›7

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

నిపుణ — పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 18.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12 Pages: 12 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 143 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

సోమవారం, సూర్యోదయం: 6-22, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: తదియ సాయంత్రం 6-57 వరకు. నక్షత్రం: మృగశిర పగలు 3-48 వరకు. వర్జ్యం: రాత్రి 11-55 నుంచి రాత్రి 1-26 వరకు. రాహుకాలం: ఉదయం 7-48 నుంచి ఉదయం 9-12 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-23 నుంచి పగలు 1-08 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-38 నుంచి పగలు 3-23 వరకు. అమృతకాలం: ఉదయం 7-35 నుంచి ఉదయం 9-04 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 8-00 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## రేవంత్ వియ్యంకుడి సంస్థకు
# 'కేంద్రం' సాయం!

NEXUS

### దివాలా కంపెనీకి 213.5 కోట్ల చేయూత.. అదానీ చొరవే కారణమని ప్రచారం

- గొలుగూరి వెంకటరెడ్డికి చెందిన నెక్సస్ ఫీడ్స్
- 2006లో ఏర్పాటు.. కుటుంబ సభ్యులే డైరెక్టర్లు!
- 2020లో దివాలా ప్రకటన.. కేంద్రానికి దరఖాస్తు
- కంపెనీకి రూ.213.57 కోట్లతో ఉద్దీపన ప్యాకేజీ
- అదానీ మంత్రాంగంతోనేనని వ్యాపార వర్గాల్లో చర్చ

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): దేశ సంపదను ప్రధాని నరేంద్ర మోదీ అవినీతిపరుడైన అదానీకి దోచిపెడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిత్యం విమర్శలు చేస్తుంటారు. అదానీ ఇచ్చే పైసలతోనే బీజేపీయేతర ప్రభుత్వాలను మోదీ పడగొడుతున్నారని ఆరోపిస్తుంటారు. అదానీకి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిస్తారు. అధిష్ఠానం చెప్పినప్పుడు తప్పకుండా పాటించాల్సిందే కదా అంటూ చిలకపలుకులు పలుకుతూ సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఆందోళనల్లో పాల్గొంటారు. కానీ తెలంగాణలో కంపెనీలు పెట్టుకునేందుకు మాత్రం అదానీకి ఎర్రతివాచీపరచి ఆహ్వానం పలుకుతారు. తెలంగాణలో కంపెనీలు పెట్టుకోవాలంటూ శాలువా కప్పి ›10వ పేజీలో

# తెలంగాణలో అదానీ సామ్రాజ్యం

### సిమెంటు పరిశ్రమ విస్తరణకు ప్రణాళికలు.. బాసటగా రేవంత్ సర్కారు



- రామన్నపేటలో ప్లాంట్‌కు వ్యతిరేకంగా ఇప్పటికే ఉధృతంగా ఆందోళన
- తాజాగా 825 ఎకరాల సున్నపురాయి మైనింగ్ విస్తరణకు సన్నాహాలు
- 29న ప్రజాభిప్రాయ సేకరణకు పీసీబీ నిర్ణయం.. వ్యతిరేకిస్తున్న ప్రజలు

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ): ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం చేస్తున్న వ్యాఖ్యలకు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి పొంతన కుదరడం లేదు. రాహుల్‌గాంధీ నిత్యం అదానీ లక్ష్యంగా కేంద్రంపై దాడి చేస్తుంటే, రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు మాత్రం అదానీకి రెడ్‌కార్పెట్ పరుస్తున్నది. సిమెంట్ పరిశ్రమలో గుత్తాధిపత్యం సాధించాలన్న అదానీ ప్రణాళికలకు రాష్ట్ర సర్కారు బాసటగా నిలుస్తూ తనవంతు సహకారం అందిస్తున్నది. తాజాగా అదానీ గ్రూప్‌కు చెందిన సిమెంట్ పరిశ్రమ కోసం నల్లగొండ జిల్లాలో సున్నపురాయి గనులను విస్తరించేందుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ప్రజాభిప్రాయ సేకరణ ›10వ పేజీలో

## ఫార్మర్ పొట్టకొట్టి..




# ఫార్మాకు నీళ్లు!

భీమా ప్రాజెక్టు నుంచి ఏటా 7 టీఎంసీలు తరలింపు?

- లగచర్ల ఫార్మా కోసం కృష్ణా నీళ్లకు సర్కారు ఎసరు!
- వనపర్తి, దేవరకద్ర, కొల్లాపూర్ రైతులకు తీవ్రనష్టం
- 1,401 కోట్లతో 42 కి.మీ గ్రావిటీ కెనాల్ ప్రతిపాదన
- రోజుకు 4 లక్షల గ్యాలన్ల నీళ్లు అవసరమని అంచనా
- అందుకే ఉస్మాబాద్ చెరువు ఆధునికీకరణకు డ్రాఫ్ట్
- డ్రాఫ్ట్ కాపీనే డీపీఆర్‌గా మార్చాలని సర్కార్ ఆదేశాలు

*'కృష్ణా నదిలోని వరద నీటిని మాత్రమే వాడుకుంటాం'.. ఇది పోతిరెడ్డిపాడు కట్టడానికి ప్రాతిపదిక కోసం నాటి సమైక్య పాలకులు చెప్పిన మాట. 'కాలువల ఆధునికీకరణ ద్వారా కృష్ణానదిలో 7 టీఎంసీలు మిగులుతాయి. ఆ మిగులు జలాలను మాత్రమే వాడుకుంటం' ఇప్పుడు రేవంత్ సర్కార్ పాలమూరు రైతులకు చెప్తున్న మాట. కానీ లగచర్ల ఫార్మా క్లస్టర్‌కు రోజుకు 4 లక్షల గ్యాలన్ల నీరు అవసరమని, అందుకోసమే కొడంగల్ లిఫ్ట్‌కు ప్రభుత్వం సిద్ధమైందని పాలమూరు రైతులు మండిపడుతున్నారు.*

హైదరాబాద్, నవంబర్17 (నమస్తే తెలంగాణ): లగచర్ల ఫార్మా కోసం రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నదంటూ ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న రేవంత్ సర్కార్ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నది. భీమా ప్రాజెక్టు నీళ్లు ఆయకట్టుకు దక్కకుండా లగచర్ల ఫార్మా క్లస్టర్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టిందని పాలమూరు రైతులు మండిపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా.. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలకు ప్రభుత్వం రూపకల్పన చేసింది. భీమా నుంచి ఏడాదికి 7 టీఎంసీల నీళ్లను తరలించేలా దీన్ని డిజైన్ చేసిందనే విమర్శలున్నాయి. మొదటిదశ పనులను రెండు ప్యాకేజీలుగా విభజించి టెండర్లు ఖరారు చేసింది. మాగనూర్, మక్తల్, నర్వ, ఆత్మకూర్, చిన్నచింతకుంట, వనపర్తి, పెద్దమందడి, పెబ్బేరు, పాన్‌గల్, వీపనగండ్ల, ›2వ పేజీలో



మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ఢిల్లీ చేరుకున్న లగచర్ల బాధితులు

## న్యాయం కోసం ఢిల్లీకి..

- లగచర్ల బాధితులకు బాసటగా బీఆర్ఎస్
- నేషనల్ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు నేడు ఫిర్యాదు
- ఉట్నూర్, నార్నూర్‌లో బంజారాల ఆందోళన
- ఘటనపై నివేదిక కోరిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్
- నేడు లగచర్లకు జాతీయ కమిషన్ సభ్యుడు

జాతీయ స్థాయికి లగచర్ల బాధితుల పోరు ›2

# కొన్న ధాన్యం.. లెక్కలు గోప్యం!



- వడ్ల కొనుగోళ్ల వివరాలివ్వని ప్రభుత్వం
- రహస్యంగా ఉంచుతున్న సివిల్ సప్లయ్
- మీడియాకూ వివరాలివ్వని అధికారులు
- ఇతర శాఖలకు చెప్పేందుకూ ససేమిరా
- కొనుగోళ్ల గుట్టు బయటపడ్తుందనేనా?

*ధాన్యం కొనుగోళ్ల వివరాలను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రోజువారీగా వెల్లడించేది. ఇప్పుడు అందుకు భిన్నమైన స్థితి. కొనుగోళ్ల లోగుట్టు బయటపడ్తుందన్న భయమో, ఏమో కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 'నో డాటా అవైలబుల్' అనేస్తున్నది.*

హైదరాబాద్, నవంబర్ 17(నమస్తే తెలంగాణ): ఎప్పటికప్పుడు వెల్లడించాల్సిన ధాన్యం కొనుగోళ్ల వివరాలను సివిల్ సప్లై అధికారులు రహస్యంగా ఉంచుతున్నారు. వివరాలను వెల్లడించేందుకు ససేమిరా అంటున్నారు. ఇన్ఫర్మేషన్ షేరింగ్‌లో భాగంగా ఇతర శాఖలకు కూడా కొనుగోళ్ల వివరాలను ఇచ్చేందుకు సివిల్‌సప్లై అధికారులు నిరాకరిస్తున్నట్టు తెలిసింది. ఎక్కడ కూడా వివరాలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారులు సైతం హెచ్చరికలు జారీ చేసినట్టుగా తెలిసింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమై నెలన్నర కావొస్తున్నా.. ఇప్పటివరకు ఒక్కసారి కూడా మీడియాకు ›8వ పేజీలో

### ఆర్థిక సమస్యలతో.. రైతు ఆత్మహత్య

- సాగు సాగక అప్పులపాలు
- తోడైన కుటుంబ సమస్యలు
- సిద్దిపేట జిల్లాలో ఘటన ›2



### మరో ఆటోడ్రైవర్ బలవన్మరణం

- ఫైనాన్స్ అప్పుతో ఆటో కొనుగోలు
- గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ›2
- నిజామాబాద్ జిల్లాలో విషాదం








## 'లగచర్ల' డైవర్షన్‌కే మూసీ నిద్ర

- కిషన్‌రెడ్డికి మూసీ బాధితుల ఆక్రందన ఇప్పుడు గుర్తొచ్చిందా?
- కాంగ్రెస్, బీజేపీ తోడుదొంగలు కలిసి ఆడుతున్న నాటకమిది
- రెండు పార్టీల రాజకీయ క్రీడను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నరు
- తగిన సమయంలో బుద్ధిచెప్తరు
- అదానీ, అంబానీలపై రాహుల్ పోరాటం బూటకం: కేటీఆర్ ›2

# కేజీఎంసీలో మెడికోకు గుండు కొట్టించారు!

- జూనియర్ హెయిర్ కటింగ్‌పై సీనియర్ల వెకిలిచేష్టలు
- ఏకంగా గుండు చేయించిన యాంటీ ర్యాగింగ్ అధికారి
- ఖమ్మంలో ఘటన.. విచారణకు ఆదేశించిన మంత్రి
- నల్లగొండ కాలేజీలోనూ వేధింపులు.. ముగ్గురిపై వేటు
- రాష్ట్రంలో మళ్లీ జడలు విప్పిన ర్యాగింగ్ భూతం

హైదరాబాద్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ)/ఖమ్మం సిటీ, నవంబర్ 17: రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో ర్యాగింగ్ భూతం జడలు విప్పి కరాళనృత్యం చేస్తున్నది. పలుచోట్ల జూనియర్ విద్యార్థులపై సీనియర్లు, కొందరు అధ్యాపకుల వేధింపులు నిత్యకృత్యమవుతున్నాయి. ఇప్పటికే వివిధ కళాశాలల్లో ర్యాగింగ్ ఘటనలు చోటుచేసుకోగా, తాజాగా ఖమ్మం, నల్లగొండ మెడికల్ కళాశాలల్లో దారుణ ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఖమ్మం గవర్నమెంట్ మెడికల్ కాలేజీ (కేజీఎంసీ)లో ఎంబీబీఎస్ ఫస్టియర్ విద్యార్థికి గుండు కొట్టించిన ›8వ పేజీలో



## ఇంకెన్ని ప్రాణాలు బలిగొంటరు?

- 11 నెలల్లో 42 మంది విద్యార్థులు చనిపోయిండ్రు
- గురుకులాల్లో మృత్యుఘోష మీకు వినిపించడం లేదా?
- సర్కారు మొద్దునిద్ర వీడదా?
- మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- హరీశ్‌రావు డిమాండ్ ›3



## బాహుబలి గేటు తొలగించారు

- సీఎం కోసం సచివాలయంలో వాస్తు మార్పులు
- 3 కోట్లతో గేట్-4కు సమీపంలో కొత్త ద్వారం ›10

## ఎలక్ట్రిక్ వాహనాలకు ఫ్రీ రిజిస్ట్రేషన్

- రోడ్‌ట్యాక్స్ నుంచి మినహాయింపు
- నేటి నుంచి నూతన ఈవీ పాలసీ
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి ›10

## మామునూర్ ఎయిర్‌పోర్టుకు 205 కోట్లు

భూసేకరణ కోసం విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం ›10


